# ప్రజాజ్యోతి ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం | 27 | జూలై | 2025 | పేజీలు: 6




## కార్గిల్ యుద్ధం భారత సైనికుల ధైర్యం

సైనికుల త్యాగాల వల్లనే దేశంలో సుశాంతం

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

కార్గిల్ విజయ దివాస్ సంద ర్భంగా అమరవీరులకు ఘన నివాళులు

6




# ఒక అభ్యర్థి ఒకే నామినేషన్..!

- ఒకేసారి జడ్పీటీసీ, ఎంపీటీసీకి పోటీ చేయడానికి నో చాన్స్
- ఎంపీటీసీకి గులాబీ, జడ్పీటీసీ ఎన్నికకు తెలుపు బ్యాలెట్ పేపర్లు
- కుటుంబంలోని ఓటర్లు అందరికీ ఒకే పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు
- జిల్లాల కలెక్టర్‌లకు ఆదేశాలు

6

స్థానిక ఎన్నికల్లోనూ నోటా !



2

## వర్షాకాలం ముందస్తు చర్యలు తీసుకోవాలి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్

## కడెం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు

అప్రమత్తమైన అధికారులు

**కడెం, జూలై 26 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టుకు వర ద నీరు పోటెత్తుతోంది. ఉధృతి ఎక్కువ కావడంతో అధికారు లు అప్రమత్తం అయ్యారు. అ ప్రమత్తమైన ప్రాజెక్టు అధి కా రులు ప్రాజెక్టు 2గేట్లను

మిగతా 2లో..



## భారీ వర్షాలకు ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి

వర్షాలకు సంబంధించి ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చూసి తక్షణ చర్యలు చేపట్టాలి



5

## కడెం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు

(మొదటి పేజీ తరువాయి... )

ఎత్తి వరద నీరు ను దిగువనున్న గోదావరిలోకి నీటిని వదులు తున్నారు. శనివారం ప్రాజెక్టు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం. కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 700 అడు గులు,4.699 టిఎంసిలు కాగా ప్రస్తుతం నీటిమట్టం 695.075 అడుగులు,3.527టిఎంసి ల వద్ద నీటి సామర్థ్యం కొనసాగు తోందని అధికారులు తెలిపా రు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తు న్న వర్షాలకు ప్రాజెక్ట్ లోకి ఇన్ ఫ్లో గా 5,400 క్యూసెక్కుల వర దనీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు యొక్క 2 గేట్లన్ ఎత్తి 10,108 క్యూసెక్కుల నీటిని ది గువనున్న గోదావరిలోకి విడు దల చేశారు. భారీ వర్షాలు కు రుస్తున్న నేపథ్యంలో ప్రజలంద రూ అప్రమత్తంగా ఉండాలని, ప్రవాహ ప్రాంతానికి ఎవరు కూ డా వెళ్లకూడదని, ప్రాజెక్టు అధి కారులు సూచించారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో బెల్లంపల్లి వన్ టౌన్ నూతన సిఐ శ్రీనివాస్ రావు ఆత్మీయ సన్మానం



**బెల్లంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి వన్ టౌన్ నూతన సిఐ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సిఐ శ్రీనివాస్ రావు శనివారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేసిన మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దళితరత్న కుంభాల రాజేష్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు అంగూరి సుభాష్,పట్టణ ప్రధాన కార్యదర్శి,పైడిమల్ల చంద్ర శేఖర్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్,ఏలుక ఆకాష్, కోశాధికారి పట్నం చక్రధర్,బెల్లంపల్లి గౌరవ అధ్యక్షులు సోత్కు శ్రీనివాస్, పాముల రాజలింగు,సుకాసి కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు గీస రాజేశం,బట్టల రమేష్, పట్టణ కార్యదర్శులు దాసరి సతీష్,పట్టణ యూత్ అధ్యక్షులు కట్ట రాం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సొంత రాజకీయా లబ్ది కోసం ఆదివాసీలను బలి చెయ్యలని చూస్తే ఖబర్దార్ సోయం బాపూరావు



**నార్నూర్, జూలై 26 (ప్రజాజ్యోతి):** తుడుందేబ్బను దుష్ప్రచారం చేస్తే సాహించేది లేదు .తుడుందెబ్బ ఆదివాసీ సమాజంలో ఒక మాతృ సంఘంగా కొనసాగుతు వస్తుంది. ఈ తుడుందెబ్బ నీకు ఎమ్మెల్యే మరియూ ఎంపీని కూడా చేసింది తుడుందేబ్బను ఏవిదంగా వ్యతిరేకంగ మాట్లాడుతున్నావ్ ఆదివాసీ సమాజానికి సంఘలకు సర్వనాశనం చెయ్యాలని చూస్తున్నావ్ నువ్వు ప్రజలలో విశ్వసం కొలిపోయినావు ఎందుకంటే ఎంపీగ ఉన్నప్పుడు ఏ ఆదివాసీలకు న్యాయం చెయ్యాలె పదవి ఉన్నపుడు ఒకటి పదవి కొలిపోయి నంక ఒకటి ఊసరవెల్లిలా పార్టీల కండువాలు వేసి ఆదివాసుల ఆస్తిత్వని దెబ్బ తినేలే మతిస్థిమ లేని వ్యక్తిగ మాట్లాడుతున్నావ్ యావత్ ఆదివాసీ సమాజానికే తెల్సు మళ్ళీ ఏదో ఒక సంఘం తయారు చేసుకొని ని సొంత రాజకీయ లబ్ది కోసం పదవి పొందాలని చూస్తున్నావ్ నీకు ఎవ్వరు నమ్మరు తుడుం దెబ్బను వీమర్శించే స్థాయి నీకు నైతిక హక్కు లేదు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కూడా ఈ సోయం బాపూరావు పై భర్త రఫ్ చేసి తమ పార్టీ నుంచి తొలగించాని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు ఖండించారు కార్యక్రమం. తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పెందూర్ దాది రావు మెస్రం మానిక్ రావు తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు ఆడ శ్రీరం తుడుందెబ్బ నార్నూర్ మండల అధ్యక్షులు మాడవి సాగర్ పాల్గొన్నారు.

## నేడే సిఆర్‌టి అర్హత పరీక్ష

- ఏర్పాట్లు పూర్తి
- సిఆర్టి పరీక్ష పారదర్శకంగా నిర్వహించాలి
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26 (ప్రజాజ్యోతి):** ఎంతో కాలంగా ఐటిడిఏ వైపు ఎదురుచూస్తున్న నిరుద్యోగ సిఆర్‌టిలు నేడు అర్హత పరీక్ష కు హాజరు కానున్నారు. ఈ ప రీక్ష కోసం అధికారులు ఏర్పా ట్లు పూర్తి చేశారు. నేడు జరగనున్న సిఆర్‌టి అర్హత పరీక్ష పారదర్శకంగా నిర్వహించాలని ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్తా అన్నారు. స్థానిక కొమురం భీం కాంప్లెక్స్ లోని సమా వేశ మందిరంలో ప్రాజెక్టు అధికారి కు ష్బూ గుప్తా తో స్పెషల్ డిప్యూ టీ కలెక్టర్ (ఎస్‌డిసి) కూన గంగాధర్, డిప్యూటీ డైరెక్టర్ (డిడి) అంబాజీ, ఈపిఓపివిటి జి మనోహర్, పీహెచ్ ఓ సందీప్ కుమార్, గిరిజన సహకార సం స్థ డివిజనల్ మేనేజర్ (డిఎంజిసిసి), ఏసీఎంఓ జగన్‌లతో కలిసి నేడు జరగనున్న సిఆర్‌టి అర్హత పరీక్షపై ఇన్విజి లేటర్స్, చీఫ్ స్పెషల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సిఆర్‌టి అర్హత పరీక్ష కు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులు ఉదయం 10 గంటలకు కేబి కాంప్లెక్స్‌లో పరీక్షా కేంద్రాలకు ముందుగా ఉండాలని సూచించారు. పరీక్షా సమయం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఓటర్ ఐడి, ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ ఏదైనా ఒక దానిని చూపవలసి ఉంటుందని అన్నారు. పరీక్షా కేంద్రంలో ప్రవేశించిన అనంతరం సమ యానికి ముందు బయటకు ఎలాంటి అనుమతించరని, సమయం అయిన తర్వాత ఆ న్సర్ షీట్ తోపాటు కొచ్చన్ పే పర్ కూడా ఇవ్వవలసి ఉంటుందని, పరీక్ష నిర్వాహణ ఇన్విజి లెటర్లు ఉదయం 8:30 కు కొమరం భీము కాంప్లెక్స్‌లో రిపోర్టు చేసి వారికి సంబంధించిన ఐడి కార్డులు, ఎగ్జామ్ మెటీరియల్ తీసుకోవాల్సిం దిగా ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఇరువై మంది అభ్యర్థులుఉంటారని, వారికి ఒక ఇ న్విజిలేటర్, 30 మంది అభ్య ర్థులకు ఇద్దరు ఇన్విజిలేటర్‌లు, 50 మందికి ముగ్గురు చొప్పున ఇన్విజిలేటర్స్ విధులు నిర్వహిస్తారని అన్నారు. ప్రతి హాలులో సీసీ కెమెరాలు అమర్చబడి ఉన్నాయని, అభ్యర్థు లకు ఇన్విజిలేటర్స్ ఎటువంటి సహాయ సహకారాలు అందిం చరాదన్నారు. జరగబోవు సిఆర్‌టి అర్హత పరీక్షకు 2200 మంది అభ్యర్థులు హాజరవు తున్నారని, పరీక్ష రాయబోవు అభ్యర్థులు సెల్ ఫోనులు, స్మార్ట్ వాచీలు, అనుమ తించబ డవని, ఇన్విజి లేటర్లకు సూ చించారు.

## వర్షాకాలం ముందస్తు చర్యలు తీసుకోవాలి

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 26 (ప్రజాజ్యోతి):** వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశమున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్ ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, ఆరోగ్య, అగ్నిమాపక, విద్యుత్, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ,జిల్లాలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. మ్యాన్‌హోల్స్, డ్రైన్లు, చెరువులు, ప్రాజెక్టుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. వర్షాకాలంలో చెరువుల వద్ద చేపల వేటకు ప్రజలు వెళ్లకుండా అవగాహన కల్పించాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాలపై ప్రజలకు హెచ్చరికలు ఇవ్వాలని, ఆడియో ద్వారా గ్రామాల్లో ప్రచారం చేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువుల వినియోగంపై పర్యవేక్షణ ఉండాలని, యూరియాను వ్యవసాయానికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రేషన్ కార్డుల పంపిణీ ప్రజాప్రతినిధుల సమన్వయంతో షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 24×7 కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, మీడియా ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర దేశిదారు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26 (ప్రజాజ్యోతి):** మహారాష్ట్ర కనికి నుండి భీం పూర్ మండలం పాక్డిగూడ గ్రామానికి అక్రమంగా తెలంగాణలో నిషేధిత దేశదారును తీసుకువచ్చి అమ్ముతున్నార న్న విశ్వసనీయ సమాచారం మేరకు జైనథ్ సిఐ డి.సాయి నాథ్, ఎస్ఐ పీర్ సింగ్, హెడ్ కానిస్టేబుల్ గంగారెడ్డి, మధు కర్ లతో కలిసి మహారాష్ట్ర కనికి నుండి అక్రమంగా మో టార్ సైకిల్ పై దేశీదారు తీసు కు వస్తున్న తొడ్సం వెంకట్రావు, ఆత్రం మోతీరామ్ లను శని వారం సాయంత్రం లింగూడ గ్రామ శివారులో అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి (50) దేశిధారు బాటి ల్లను స్వాదీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందని ఎక్సైజ్ అధి కారు లు తెలిపారు. దేశిదారు తర లించడానికి ఉపయోగించిన బైకును కూడా సీజ్ చేసి వారిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయ డం జరిగిందని తెలిపారు. మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలలో పటిష్ట నిఘా ఏర్పా టు చేయాలని, జిల్లాలో అసాం ఘిక కార్యక్ర మాలు చేపట్టవ ద్దని , జిల్లాలో ఎక్కడ దేశిధారు, పేకాట, మట్కా, గుట్కా, గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అట్టి వారిపై ఉక్కుపాదం మోపాలని అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచనల మేరకు మహా రాష్ట్ర సరి హద్దు ప్రాంతాలలో నిఘా పటిష్టం చేసినట్లు డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపు తూనట్లు జైనథ్ సిఐ డి.సాయి నాథ్‌లు తెలిపారు. దేశిదారు అమ్మేటకు తరలిస్తున్న ఇద్దరిని చాకచక్యంగా పట్టి కున్న జైనథ్ సి.ఐ డి.సాయినాథ్, ఎస్ఐ పీర్ సింగ్, హెడ్ కానిస్టేబుల్ గంగారెడ్డి, మధుకర్‌లను డిఎస్పీ జీవన్ రెడ్డి అభినందించారు. మండలంలో ఎక్కడైనా దేశీధారు, పేకాట, మట్కా, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నట్లయితే సమా చారం (జైనథ్ సి.ఐ 8712659916, భీంపూర్ ఎస్ఐ 8712659931లకు) ఇవ్వాలని, వారి వివ రాలను గోప్యంగా ఉంచుతామని జైనథ్ సి.ఐ డి.సాయినాథ్ తెలిపారు.

## సైబర్ నేరాలు ఎన్నోరకాలు

# అన్నింటికీ అప్రమత్తతే ప్రధాన అస్త్రం

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు అధికమయ్యే ప్రాబ ల్యం ఎక్కువ
- సైబర్ నేరానికి గురైతే 1930 కి సంప్రదించాలి లేదా
- ఈవారం జిల్లా సైబర్ క్రైమ్ లో 14 ఫిర్యాదులు నమోదు
- సైబర్ క్రైమ్ పై ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి పర్యవేక్షణ
- బాధ్యతలకు సత్వర న్యా యం అందించే దిశగా కృషి



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26 (ప్రజాజ్యోతి):** ఆధునిక సమాజంలో సైబర్ నేరాల ద్వారా నేరగాళు అమా యకులను బురిడీ కొట్టిస్తూ డబ్బు దోచుకుంటున్న సందర్భంలో ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని, ఎలాంటి అత్యాశతో డబ్బులను పోగొట్టుకోకుండా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎ స్ తెలిపారు. శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, గతవారం జిల్లా సైబర్ క్రైమ్ బృందానికి వచ్చి న ఫిర్యాదులపై వివరించారు. ఈవారం జిల్లా సైబర్ క్రైమ్ బృందానికి 14 ఫిర్యాదులు అందాయని,అందులో డబ్బు అత్యాశతో ప్రజలు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు లు సంపాదించాలనే ఆలోచ నతో ఉన్న వారిని సైబర్ క్రైమ్ నేరగాళ్లు ఉచ్చులోకి దించు తూ వారి డబ్బును కాజేస్తు న్నారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నూతన సైబర్ క్రైమ్ పద్ధతు లు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు డెబిట్ కార్డు ఫ్రాడ్, సోషల్ మీడియా ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్ లాంటివి జరుగుతు న్నాయని,వాటి వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూ చించారు.

### గతవారం ఆదిలా బాద్ జిల్లాలో నమోదైన పలు ఫిర్యాదుల వివరాలు

ఆదిలాబాద్ రెండో పట్టణ పో లీస్ స్టేషన్ లోని పరిధిలో సిఐ డి అధికారులంఅంటూ ఫోన్ ద్వారా బెదిరించి నువ్వు అశ్లీల దృశ్యాలు చూస్తున్నావు, నీపై ఫిర్యాదు వచ్చింది, డబ్బులు పంపకపోతే కేసు నమోదు చే స్తామంటూ బెదిరించగా బాధి తలు 17వేల రూపాయలను పంపి మోసపోయారు.మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక బాధితునికి లోన్ ద్వారా 50 వేల రూపాయలను అందజే స్తామని వివరాలన్నీ సేకరించి అతని వద్ద నుండి 20 వేల రూ పాయలను తస్కరించారు. ఇ చ్చోడ మండలంలోని ఒక బా ధితుడు ఇన్ స్టాగ్రామ్ లో భార త్ ఫర్టిలైజర్ అనే లింక్ ని ఓపె న్ చేసి బిజినెస్ ద్వారా అధిక డబ్బులు తక్కువ సమయం లో సంపాదించగలమని చెప్పి న సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి విడతల వారీగా దాదాపు 3 లక్షల రూపాయలను వారికి అందజేశాడు. మావల పరిధి లోని ఒక బాధితుడు క్రెడిట్ కా ర్డు అప్లికేషన్ వీడియో కాల్ ద్వారా చేస్తూ తన స్క్రీన్ ని షేర్ చేయడం ద్వారా దాదాపు 70 వేల రూపాయలను సైబర్ నేరగాళ్లు అతని అకౌంట్ నుం డి తస్కరించారు. బోథ్ మండలంలోని ఒక బాధితునికి హెచ్ డి ఎఫ్ సి క్రెడిట్ కార్డు లిమిట్ పెంపొందించుతామని చెప్పి ఫోన్ చేసి బాధితుని వివరాలు తీసుకొని కార్డు ద్వారా దాదా పు 42 వేల రూపాయలను తస్కరించారు. ఇలా వీరందరూ జిల్లా సైబర్ కార్యాలయంలో 1930 లేదా వెబ్సైట్‌లో ఫిర్యాదు చేయగా జిల్లా పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి వారి అకౌంట్లో ఉన్న డబ్బులను సాధ్యమైనంత వర కు ఫ్రీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అందుకే బాధితు లు సైబర్ నేరగాళ్ల ద్వారా మో సపోయామని గ్రహించిన వెంటనే గోల్డెన్ హావర్ గంటలోపు స్పందించి 1930 లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ లో https://cyber-crime.gov.in లాగిన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నే రాలపై ఎప్పటికప్పుడు సైబర్ క్రైమ్ సిబ్బంది అవగాహన స దస్సులను ఏర్పాటు చేస్తూ ప్ర జలను చైతన్య పరచడం జరు గుతుందని, వీలైనంతవరకు అప్రమత్తతో ఉంటూ ప్రజలు సైబర్ నేరగాల ద్వారా మోస పోకుండా ఉండాలని సూచిం చారు.

# విష జ్వరాలు ప్రబలకుండా హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

- సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగన్ సింగ్
- ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యు ) జిల్లా కార్యదర్శి మడావి రేణుక డిమాండ్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26 (ప్రజాజ్యోతి):** ఏజెన్సీ ప్రాంతాల్లోని గ్రామాలలో వర్షాకాలంలో విష జ్వరాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. శనివారం నాడు అదిలాబా ద్ రూరల్ మండలం అర్లి (బి) గ్రామ పంచాయతీ శివారులో నివసిస్తున్న నిశాన్ఘాట్ గ్రామాన్ని సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షాల సీజన్ కావడంతో ఏజెన్సీ ప్రాం తంలో విశ్వ జ్వరాలకు ప్రాణా లు కోల్పోయే ప్రమాదం ఉన్నం దున ప్రభుత్వ వైద్యాధికారులు తక్షణమే గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కో రారు. అదేవిధంగా గ్రామ పం చాయతీల్లో ప్రత్యేక అధికారు లు, గ్రామ కార్యదర్శిలు పారి శుద్ధ పనులను ఎప్పటికప్పు డు చేపట్టి గ్రామాలను పరిశు భ్రంగా ఉంచాలని ఆయన కోరారు.ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలు నివ సిస్తున్న ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు పర్యటిస్తూ గ్రామాల్ని ఆరోగ్య కరంగా ఉంచేందుకు తగు చ ర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఇప్పటికే ఏజెన్సీ ప్రాం తాల్లో విష జ్వరాలను బారిన పడి అనేకమంది ప్రాణాలు కో ల్పోతున్నారని ఆయన ఆవేద న వ్యక్తం చేశారు.మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, లాంటి విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కు మ్ర వనిత, టేకం అనిత, ఆత్రం రుక్మ భాయి, ఆత్రం లక్ష్మిభాయి, టేకం లక్ష్మీబాయి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నా రు.



## ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**కాగజ్ నగర్ టౌన్, జూలై 26 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎరువుల దుకాణాలను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా డీలర్లను స్టాక్ వివరాలను మరియు మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ కాగజ్నగర్ డివిజన్ ఏడిఏ మనోహర్ ను అడిగి తెలుసుకున్నారు. ఏవో రామకృష్ణ ఇప్పటివరకు వివిధ సొసైటీల ద్వారా 32,500 బస్తాల యూరియాని మరియు ప్రైవేటు డీలర్ల ద్వారా 39, 100 బస్తాల యూరియాని పంపిణీ చేశామని కలెక్టర్ కు వివరించారు. ఎప్పటికప్పుడు స్టాక్ వివరాలను సరిచూసుకోవాలని స్టాక్ రిపోర్ట్ ప్రతిరోజు పై అధికారులకు తెలుపాలని వ్యవసాయ అధికారులకు కలెక్టర్ తెలిపారు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. రైతులకు నానో యూరియా మరియు నానో డీఏపీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎరువుల దుకాణాలను ప్రతిరోజు తనిఖీ చేయాలని అన్నారు. రైతులు నానో యూరియావైపు దృష్టి సారించేలా కృషి చేయాలని అన్నారు రైతులకు ఎరువుల కొడత లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, మరియు మండల రెవెన్యూ అధికారి మధుకర్, ప్రసాద్ డీలర్లు పాల్గొన్నారు.

## రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన మాజీ ఎంపీ సోయం బాపూరావు

### సన్మానించిన జిల్లా మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సోని యా మంథాని

### నేడు రాష్ట్ర అధ్యక్షుడుగా సో యం ప్రమాణం



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26 (ప్రజాజ్యోతి):** ఆదివాసి గిరిజనుల ప్రధాన సంఘమైన రాజ్ గోండు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడి గా మాజీ ఎంపీ సోయం బాపూరా వు నియమితులయ్యారు. ఇటీ వల ఆ సంఘం జాతీయ నా యకులు, రాష్ట్ర, జిల్లా నాయ కులు కలిసి సోయం బాపూరా వు ను రాష్ట్ర అధ్యక్షుని గా ఎం పిక చేశారు. ఈ మేరకు నేడు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్ లో రాష్ట్ర అ ధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమా నికి పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు సై తం హాజరుకానున్నారు. ఈ నె ల (27న) నేడు రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు గా ప్రమాణ స్వీకారం చేయను న్న మాజీ ఎంపీ సోయంబాపూ రావుని జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలుసోనియా మంథాని అయన నివాసంలో శనివారం మర్యాద పూర్వకం గా కలిసి శాలువాతో సన్మానిం చారు. సన్మాన కార్యక్రమంలో జిల్లా మహిళ కాంగ్రెస్ ఉపాధ్య క్షురాలు సోనియామంథాని తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకు రాలు లత, కర్మ, హకీం, మోసి న్, రహీం తదితరులు ఉన్నా రు.

## దేశ సైనికుల సత్తాను చాటిన కార్గిల్

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26 (ప్రజాజ్యోతి):** భారత దేశ సైనికుల సత్తా ఏం టో పాకిస్తాన్ పై కార్గిల్ యుద్ధం విజయం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పడం జరిగిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నా రు. కార్గిల్ విజయ దివస్ సం దర్భంగా శనివారం ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలోగల కార్గిల్ పార్కులోని అమర వీరుల స్థూపం వద్ద బిజెపి పార్టీ శ్రేణులు, మాజీ సైనికులతో కలి సి అమరవీరులకు ఘనంగా ని వాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 25 ఏళ్ల క్రితం పాకిస్తాన్ సైనికులతో దేశ సైనికులు విరోచితంగా పోరాడి కార్గిల్ విజ యాన్ని సాధించి పెట్టారని అ న్నారు. ఈ యుద్ధంలో ఎంతో మంది దేశ సైనికులు అమరులయ్యారని, వారి త్యాగం ఎన్నటికీ వృధా పోదని పేర్కొన్నా రు. కుటుంబాలను సైతం లెక్క చేయకుండా దేశ రక్షణకు సైని కులు చేస్తున్న కృషి గర్వకారణమని అన్నారు. ఎప్పుడు శాంతిని కోరుకునే భారతదేశం ప్రపంచమంతా శాంతి యుతంగా ఉండాలని ఆకాంక్షిస్తుంద న్నారు. మన రక్షణ కోసం అమ రులైన వీర సైనికులకు నివాళులర్పించడం ప్రభుత్వం ద్వారానో, లేదా పార్టీలు ద్వారానో కాకుండా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం, ఆకుల ప్రవీణ్ లాలా మున్నా,వేదవ్యాస్ జోగురవి, దినేష్ మటోలియా గందె కృష్ణ. గందే విజయ్, రాజేష్ మాజీ సైనికులు, ఎన్.సి.సి క్యా డేట్లు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

### సెలెక్ట్ అయిన నిరుద్యోగులకు అఫాయింట్ లేటర్లు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**ఇచ్చోడ రూరల్, జూలై 26 (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య భారత దేశంలో వెనుబడిన ప్రాంతం బోథ్ ని యోజకవర్గ నిరుద్యోగ యువ తి యువకుల బాధను చూసి వారికి ఒక ఉపాధి కల్పించాల న్న ఉద్యేశ్యంతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శని వారం ఇ చ్చొడ మండల కేంద్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కు విశేష స్పందన వచ్చింది. వేల సంఖ్యలో నిరుద్యోగులు వచ్చి ఇంటర్వ్యూలకు హాజర య్యారు. ఈ సందర్భంగా ఇం టర్వ్యూలో ప్రతిభ కనబరిచిన నిరుద్యోగులకు సంబంధిత కం పెనీల ఆఫర్ అపాయింట్మెంట్ లేటర్లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ జాబ్ మేళాకు మొత్తం రిజిస్ట్రేషన్ 6,448 మంది యువతీ యువకులు చేసుకొని, ఇంతటి వర్షంలో సై తం 4,532 మంది హాజరు కా వడం సంతోషంగా ఉందన్నా రు. శనివారం జరిగిన జాబ్ మే ళాలో తక్షణమే మొదటి రౌండ్ లోనే సెలెక్ట్ అయిన 312 మం ది నిరుద్యోగులకు బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాధవ్ నియామక పత్రలను అందజేశారు. రాను న్న రోజుల్లో నియోజకవర్గ యువత అందరికి ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తానని తెలిపా రు. ఈ కార్యక్రమంలో బోథ్ ని యోజకవర్గ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.





# ఖబడ్దార్ సోయం బాపురావు



- తుడుందెబ్బను, తుడుందెబ్బ నాయకత్వాన్ని విమర్శించే నైతిక హక్కు సోయంకు లేదు
- తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26 (ప్రజాజ్యోతి):** మాజీ ఎంపీ సోయం బాపూరా వు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, ఆదివాసిహక్కు ల పోరాట సమితి (తుడుందెబ్బ)ను కానీ నాయకులను కా నీ విమర్శించే నైతిక హక్కు సో యంకు ఏమాత్రం లేదని తు డుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ గోడం గణేష్ హెచ్చరించారు. తుడుందెబ్బ అనుగ్ర హం వల్లే ప్రస్తుతం ఈ స్థాయి లో ఉన్నావని, దానిని మరిచి పోవద్దని సూచించారు. శనివారం కొమరం భీమ్ కాలనీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ఆదివాసుల మాతృ సం ఘమైన తుడుందెబ్బ ఆదివా సీల అస్తిత్వం కోసం, ఆదివాసీల మనుగడ కోసం, ఆదివాసీల హక్కులు, చట్టాల అమలు కోసం, జల్, జంగల్, జమీన్ కోసం, ఆదివాసీల సాంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కో సం, మావానాటే మావారాజ్ ( స్వయంపాలన) సాదన కై ఏ ర్పాటైందని, తుడుందెబ్బ కో సం ఎంతో మంది ఆదివాసి పో రాట యోధులు తమ నెత్తురు ధార పోశారని, దబ్బకట్ల న ర్సింగరావు, ఖండేలామల్లక్క, సిడాం శంభు, ఉయికసంజీవ్, కోరంగ గోవిందరావు, జువ్వాజి లక్ష్మీనారాయణ, మడావిచిత్రు పటేల్, ఇలా అనేక మంది ఆది వాసి అమరవీరుల అమర త్వం తో అనేక మంది ఆదివా సీల త్యాగాలతో నేడు అది లా బాదు నుండి శ్రీకాకుళం వరకు అలుపెరుగని పోరాటం కొన సాగిస్తూ వస్తున్నారని, ఏ ప్రభు త్వాలు అధికారంలోకి వచ్చినా ఆదివాసి హక్కుల పోరాట స మితి (తుడుందెబ్బ) అగ్ర బాగాన నిలుస్తూ ఆదివాసీల పక్షా న ఆదివాసుల కోసం ప్రతిక్షణం, అనుక్షణం ప్రతిపక్షంలో ఉంటూ ఆదివాసి హక్కులు చట్టాల అమలు కోసం ఆదివా సీల అస్తిత్వం కోసం ఆదివాసు ల పై జరుగుతున్న దాడులకు ఎన్ని నిర్బంధాలు పెట్టిన ఆది వాసుల మనుగడ కోసం నిరం తరం ఆదివాసీల పక్షాన నిలబ డి పాలక వర్గాలతో పోరాడు తూ వస్తున్నది కానీ సోయం బాపూరావు తన స్వార్థ రాజకీ య ప్రయోజనాల కోసం ఆది వా సీలను,తుడుందెబ్బను అడ్డుపెట్టుకొని బిఆర్ఎస్, కాంగ్రె స్, వైఎస్ ఆర్ సిపి, టిడిపి, కాంగ్రెస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీ లలో చేరి ఎమ్మెల్యే, ఎంపీ పద వులు అనుభవించి నేడు కాంగ్రె స్ పార్టీలో కొనసాగుతూ ఇన్ని పార్టీలు మారినా నీకు ఆదివా సీలు, తుడుందెబ్బ అండగా ని లబడి నీ రాజకీయ ఎదుగుదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ని లబడి పని చేసింది కానీ నీవు ఈ రోజు విలాస వంతమైన జీవితాలు గడుపుతూ తన మా తృ సంఘం తుడుందెబ్బనీ, తుడుందెబ్బ నాయకత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటు అని అన్నారు. మీకు నిజంగా చేతనై తే, ఆదివాసులపైన ప్రేమ ఉం టే, ఆదివాసీ చట్టాల అమలు కోసం, ఆదివాసీల అస్తిత్వం కో సం, ఆదివాసీల మనుగడ కో సం, ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ కో సం, 49 జివో రద్దు కోసం 1/7 0, పేసాచట్టాల అమలు, నిరు ద్యోగ యువతకు ఉద్యోగాల కోసం, అటవీ భూముల పట్టా ల కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలతో పోరాడండి కానీ కోవ ర్టుగా మారి ఆదివాసి ల ఉద్య మాన్ని విచ్చినంచేయడానికి, అణిచి వేయడానికి ప్రయత్ని స్తే ఆదివాసి సమాజం తుడుం దెబ్బ చూస్తూ ఊరుకోదని హె చ్చరించారు. మీయొక్క నీచ చరిత్ర యావత్ ఆదివాసి స మాజానికే కాకుండా తెలంగా ణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు తెలుసు అని, మీరు దయ్యాలు వేదాలు వల్లిస్తూ నీ లాంటి నీచ చరిత్ర గల వ్యక్తు లను తుడుందెబ్బ, ఆదివాసీ లు ఎప్పుడో దూరం చేశారని అన్నారు. ఉద్యమ చరిత్రలో ఎంతో మంది నీలాంటి వారినీ చవి చూసింది తుడుందెబ్బ అని, లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, ఆ దివాసులకు అనేక మాయమా టలు చెప్పి జంగుభాయి, పె ర్సాపేన్ దేవుళ్ళు మీద, కన్న తల్లిదండ్రుల మీద ప్రమాణం చేసి, రెచ్చగొట్టి ఎమ్మెల్యే ఎంపీ కాగానే గాలికి వదిలేసి విలాస వంతమైన జీవితాలకు, జల సాలకు అలవాటు పడి ఆది వాసీలను మరిచి పోయావు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, తెలంగాణ రాష్ట్ర వ్యా ప్తంగా ఎంతో మంది ఆదివాసి యువతి, యువకులను, ప్రజ లను రెచ్చగొట్టి వారిపై ఒక్కొ క్కరిపై 50, 60 కేసులు పెట్టించి ఈ రోజుకు వారు కోర్టుల చు ట్టూ తిరుగుతున్నా ఇప్పటి వ రకు మీరు ఒక్క ఆది వాసిని కూడా పట్టించుకోక పోవడం ఇది నిజం కాదా అని ప్రశ్నించా రు. మీ విజ్ఞతకే వది లేస్తున్నా మన్నారు. నీకు దమ్ము, ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రా... లేదా ఎక్కడికి రమ్మంటావో చెప్పు మేమే వస్తాం, నేడు నీ ప్రమాణ స్వీకారం ఉంది కదా అక్కడికి రమ్మంటావా.. ఏక్క డికి రమ్మంటే అక్కడికి వస్తాం, లేదా మీ ఇంటికి రమ్మంటే ఇం టికి వస్తారు అని సవాల్ విసి రారు. కుమురం భీమ్ చౌరస్తా కు రా నువ్వే చెప్పు ఎక్కడికి రమ్మంటావు మా తుడుందెబ్బ మండల నాయకులు చాలు నీతో చర్చించడానికి అని స వాల్ చేశారు. తుడుందెబ్బ అన్ని ఆదివాసి సంఘాలను, అ న్ని తెగల కుల సంఘాలను, ప్ర జాస్వామిక ఉద్యమాలను గౌ రవిస్తూ నేడు అనేక ఉద్యమా లలో పాల్గొంటూ ఆదివాసీల పక్షాన నిరంతరం పోరాడుతు న్న ఏకైక సంస్థ తుడుందెబ్బ అని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీ నాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి సీతక్కలు సోయం బాపూరావు లాంటి వ్యక్తులను పార్టీకి దూరం పె ట్టాలని, ఇలాంటి మోసం చేసే వారు మీ కాంగ్రెస్ పార్టీకి అవస రమా అని ప్రశ్నించారు. సో యం మూలంగా మీ కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వంకు తీవ్రంగా నష్టం జరిగే అవకాశం ఉందని, కాం గ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం పు నరాలోచించుకో వాలని ఆ య న విజ్ఞప్తి చేశారు. ఈ విలే కరు ల సమావేశంలో గోడం గణేష్ తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తో పాటు వెట్టి మ నోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గోడం రేణుక ఆదివాసి మహి ళా సంఘం జిల్లా అధ్యక్షురాలు, సలాం వరుణ్ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి, ఉయిక ఇందిరా ఆదివాసి మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు, ఆత్రం గణప తి డివిజన్ ఉపాధ్యక్షులు, గే డం విష్ణు ఆదివాసి యువజన జిల్లా నాయకులు, వేడ్మము కుంద్ మండల ప్రసిడెంట్ మా వల, గేడంఆనంద్ రావు, కుంర కేశవ్ రావు, ఉయిక సంజు, తోడసం ప్రకాష్, ఉయిక చంద్ర కాంత్, గేడంచరణ్, చిక్రం సోమ్ము, మడావి అనసూయ, చహకటి అనుసూయ ఉపాధ్య క్షురాలు, తదితరులు పాల్గో న్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాణ , ఆస్తి నష్టం

# వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి

- వర్షాలకు సంబంధించి ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చూసి తక్షణ చర్యలు చేపట్టాలి
- సాత్నాల, మత్తడి వాగు, పెన్ గంగ, ఛనక ప్రాజెక్టుల నీటి మ ట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవే క్షించాలి
- ముఖ్యంగా గిరిజన మారుమూల ప్రాంతాల ప్రజల పై ప్రత్యేక దృష్టి సారించాలి
- వేడి చేసిన నీటిని తాగేలా అవ గాహన కల్పించాలి
- ట్యాంకులను శుభ్రం చేయాలి
- అదిలాబాద్ జిల్లా ప్ర త్యేక అధికారి, రాష్ట్ర ఆబ్కారీ కమిషనర్ సి. హరికిరణ్

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26 (ప్రజాజ్యోతి):** గత మూడురోజులుగా ఏక ధాటిగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేప ధ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర ఆబ్కారీ కమిషనర్ సి. హరికిరన్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మం దిరంలో శనివారం ఆయన జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి భారీ వర్షాలు, సీజనల్ వ్యాధులు, యూరియా, ఎరువుల నిల్వలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అ ధికారి హరికిరన్ మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభ వించకుం డా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు గానే అన్ని జాగ్రత్తలు తీసుకో వాలని, ముఖ్యంగా జిల్లాలో గల శివసాగర్ ప్రాజెక్ట్, కల్వర్టులు, వంతెనలు తదితర ఏరి యాలలో ప్రమాదాలు జరగ కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆప్రాంతాలపై ప్రత్యే క దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. పరీవాహక ప్రాంతం తో పాటు కాలువలు, చెరువులు, ఇతర జలాశయాలలో చేపలు పట్టడానికి ఎవరూ వెళ్ల కుండా చూడాలన్నారు. ఎలాం టి పరిస్థితులు ఎదురైనా తక్ష ణమే స్పందించేలా ఎన్ డిఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమ త్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీ దుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పరిస్థితిని ఎప్పటి కప్పుడు సమీక్షించాలని ఆదే శించారు. ఇటీవలే జిల్లాలో జలదిగ్బంధంలో చిక్కుకున్న సంఘటనలు నెలకొన్నాయని గుర్తు చేస్తూ, అలాంటి ప్రదేశా లకు ప్రస్తుత పరిస్థితుల్లో ఎవ రూ వెళ్లకుండా కట్టడి చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే, అవసరమైన పక్షంలో రాష్ట్రం నుండి సహాయక బృందాలు పంపిం చేలా చూస్తామని, స్థానిక పరి స్థితుల గురించి జిల్లా యంత్రాంగం ద్వారా ఎప్పటి కప్పు డు తెలియజేయాలని అధికా రులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పని చేస్తూ, భారీ వ ర్షాల వల్ల వరద పరిస్థితి నెల కొంటే సమర్ధవంతంగా ఎదుర్కోవాలని ఆన్నారు.పురాతన, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉం టున్న వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని , వర్షపు నీరు పెద్ద ఎత్తున నిలిచే ప్రాంతాల పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని అన్నారు. ఎ క్కడ కూడా చెరువులు, కాలు వలకు గండ్లు పడకుండా పరిస్థితులను పర్యవేక్షించాలని అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బందిని, మందులను అందుబాటులో ఉంచాలని, గ్రామాల్లో ఫిఫర్ సర్వే నిర్వ హించి ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించా లని, డెంగ్యూ, మలేరియా, టై ఫాయిడ్, విషజ్వరాలు, అతి సారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో ప్రత్యేక శ్రద్ద వహించాలని ఆన్నా రు.వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులు పూర్తి స్థాయిలో అందుబా టులో ఉన్నాయని, అన్ని ప్రాంతాల రైతులకు ఎరువులు సర ఫరా అయ్యేలా ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ తో పాటు అగ్నిమాపక శాఖ, పోలీస్, మున్సిపల్ తదితర కార్యాలయా ల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పా టు చేశామని తెలిపారు. జిల్లా లో వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 18004251939కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని సూచించారు. భారీ వర్షాల పరిస్థితి గురించి వాతావరణ శాఖ అందిస్తున్న సూచనలను ఎప్పటి కప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేస్తు న్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అత్యవ సర పరిస్థితి ఏర్పడితే స్థానికులను తరలించేలా పునరావాస కేంద్రాలను కూడా గుర్తించి తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. .ప్రాజెక్టులు, రిజర్వాయర్‌లు, చెరువులలో వచ్చి చేరుతున్న వరద జలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని, అన్ని విక్రయ కేం ద్రాల్లో స్టాక్ వివరాలతో కూడిన బోర్డు ప్రదర్శించేలా చర్యలు తీ సుకున్నామని వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో అద నపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, ఆర్‌డిఓ స్రవంతి జిల్లా అధికారులు పాల్గొన్నారు.









## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్‌కు ఘనస్వాగతం తెలిపిన కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్ర త్యేక అధికారి రాష్ట్ర ఆబ్కారీ కమిషనర్ సి. హరి కిరణ్ శని వారం రాత్రి ఆదిలాబాద్ జి ల్లాకు చేరుకున్నారు. ప్రత్యేక అధికారి జిల్లాకు వచ్చిన సం దర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరం ఆవరణ లో పూల మొక్క అందించి జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్వాగతం పలికారు.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మున్సిపల్ కమిషనర్ ప్రేరణ




**కాగజ్ నగర్ రూరల్, జూలై 26 (ప్రజాజ్యోతి)** కాగజ్ నగర్ పట్టణంలోని వార్డ్ నెంబర్ ఐదు సర్దార్ బస్తీలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇళ్లు కేటాయించబడిన లబ్ధిదారులు ఉత్సాహంగా ముగ్గు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్పుల రాజేందర్ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఆయన లబ్ధిదారులతో మాట్లాడి, కొబ్బరి కాయ కొట్టి శుభకార్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలి. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, త్వరలోనే మీ స్వంత ఇంటిలో ప్రవేశించండి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, మున్సిపల్ అధికారులు మరియు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు. సర్దార్ బస్తీ నివాసులు పాల్గొన్నారు.

## ఆర్మీ జావాన్ ఆకాష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ జి నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26 (ప్రజాజ్యోతి):** గత 20 న బజార్ హత్నూర్ మండలంలోని వర్త మన్నూరు గ్రామానికి చెందిన వీర జవాన్ మృతి చెందిన నలు వాల ఆకా ష్ కుటుంబ సభ్యుల ను ఆది లాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ శనివారం పరా మర్శించారు.ముందుగా ఆయ న చిత్రపటానికి పూలమా ల లు వేసి నివాళులర్పించారు. ఎంపీ తో బజార్ హత్నూర్ మండల నాయకులు, మాజీ జడ్పిటిసి కొత్త శంకర్, అల్కా గణేష్, నానం రమణ, న్యాయ వాది ఎట్టం రాములు, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మాజీ ఎంపీ టీసీ సభ్యుడు మురళి, రాజే శ్వర్, మాజీ సర్పంచ్ అల్లం రా జు, శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి రమణ రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.






- ఒకేసారి జడ్పీటీసీ, ఎంపీటీసీకి పోటీ చేయడానికి నో చాన్స్
- కుటుంబంలోని ఓటర్లు అంద రికీ ఒకే పోలింగ్ బూత్ లో ఓ టు హక్కు
- ఎంపీటీసీకి గులాబీ, జడ్పీటీసీ ఎన్నికకు తెలుపు బ్యాలెట్ పే పర్లు
- స్థానిక ఎన్నికల్లోనూ నోటా!
- జిల్లాల కలెక్టర్ లకు ఆదేశాలు

**ఆదిలాబాద్, జూలై 26 (ప్రజాజ్యోతి):** గతంలో ఒక అభ్యర్థి అనేక ప దవులకు పోటీచేసే అవకాశం కల్పించారు. ఇప్పుడు ఒక అ భ్యర్థి ఒక్క పదవికే పోటీ పడా ల నే నిబంధనను తీసుకురాను న్నారు. ఒక అభ్యర్థి ఒకేసారి జడ్పీటీసీ, ఎంపీటీసీ పదవులకు పోటీచేసే అవకాశమూ ఈసారి ఉండబోదని తెలుస్తోంది. ఇలా ఈసారి స్థానిక ఎన్నికల్లో అనేక కొత్త నిబంధనలను అమలు చే య నున్నట్లు తెలుస్తోంది. రా ష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల చిక్కుముడి వీడ కపోయినా, షెడ్యూల్ ఎప్పు డొచ్చినా ఎన్నికలు నిర్వహిం చేందుకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో రూ పొందించిన ఓటర్ల జాబితా ఆధారంగా పంచాయతీలు, వార్డులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థా నాలను విభజించారు. చనిపో యినవారి పేర్లను తొలగించి, కొత్తగా ఓటర్లను చేర్చి నూతన జాబితాను రూపొందించారు. ఈ సారి కొత్తగా నోటాను తీసు కొస్తున్నారు. 2004 నుంచి పా ర్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల పో లింగ్‌లో మాత్రమే అమలులో ఉన్న నోటా ఇప్పుడు స్థానిక ఎ న్నికల్లోనూ అమలు చేయను న్నారు. ఈ మేరకు బ్యాలెట్ పేపర్లలో నోటాను ముద్రించాలని జిల్లా ఉన్నతాధికారులకు, ఎన్నికల అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీచేశారు. ఎంపీ టీసీ పోలింగ్ కోసం గులాబీ, జడ్పీటీసీ ఎన్నిక కోసం తెలు పు రంగు బ్యాలెట్ల పేపర్లను సిద్ధం చేస్తున్నారు. గతంలో మండలం యూనిట్‌గా తీసు కున్నందున ఒక కుటుంబంలో నలుగురు ఓటర్లు ఉంటే కొన్ని సార్లు వారి ఓట్లు వేర్వేరు పో లింగ్ కేంద్రాల పరిధిలో ఉండే వి. ఈ సారి గ్రామాన్ని యూని ట్‌గా తీసుకుంటున్నందున కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ బూత్ పరిధిలో ఓటు వేసేలా చర్యలు తీసుకోనున్నా రు. కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

### ఎన్నికల నాటికి కొత్త ఓటర్లకు చాన్స్

ఎన్నికల నాటికి కొత్త ఓటర్ల చే రిక, ఉన్నవారిలో మార్పులు, చేర్పులకు దరఖాస్తులను ఆ హ్వానిస్తే వారి వివరాలతో వా ర్డుల వారీగా అనుబంధ జాబి తానూ రూపొందిస్తారు. బ్యా లెట్ బాక్స్‌లు, బ్యాలెట్ పత్రా లను అధికారులు సిద్ధం చేసే పనిలో ఉన్నారు. గతంలో ఉ న్న బ్యాలెట్లు, సీళ్ లను పరి శీలించాలని ఇప్పటికే పంచా యతీరాజ్ గ్రామీణాభివృద్ధి శా ఖ డైరెక్టర్ సృజన ఆదేశించా రు. ఎంతమంది ఎన్నికల రిట ర్నింగ్ అధికారులు (ఆర్వోలు), సహాయ రిటర్నింగ్ అధికారు లు, (ఏఆర్వోలు), పోలింగ్ సి బ్బంది అవసరమని గుర్తించిన వివరాలను ఆన్‌లైన్‌లో పొందు పరిచారు. ఒక్కో పోలింగ్ స్టేష న్ కు ఒక ప్రిసైడింగ్ అధికారి తో పాటు నలుగురు అధికారు లను నియమించనున్నారు.

### కలెక్టర్లకు ఎస్ఈసీ ఆదేశాలు

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వా హణ కోసం జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈసీ) ఆదేశాలను జారీ చేసిం ది. ఎన్నికల కోసం జిల్లా స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించింది. ఈ మేరకు తా జాగా జిల్లాల కలెక్టర్లకు ఉత్త ర్వులను జారీచేసింది. బ్యాలె ట్ బ్యాక్సులు, పోలింగ్ సిబ్బం ది, కావాల్సిన సామగ్రి, ఇతర సమాచారాన్ని నిర్ణీత ఫార్మాట్ లో పంపించాలని ఆదేశాల్లో పేర్కొంది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించిన గణేష్ కుమార్ జాదవ్

**నార్నూర్, జూలై 26 (ప్రజాజ్యోతి):** తరగతి గదులలో అమర్చిన సి సి టీవీ కెమెరాలను పరిశీలించిన అనంతరం. అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఏజెన్సీ మారుమూల గ్రామాలలోని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు ఒక్కడు కూడా డ్రాప్ అవుట్ కాకుండా చూసుకోవడం ప్రతి అధ్యాపకుని బాధ్యత ఉంది. మరియు కళాశాలలో హాజరు శాతంతో పాటు జూలై 31 వరకు అడ్మిషన్లు పెంచాలని సూచించారు. విద్యార్థుల హాజరు ప్రమాణాలు పెంచేందుకు, ఆర్టీసీ డిఎంకి మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిస్తా అని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట కేశవులు, అధ్యాపకులు కె బాలాజీ,ఉదయ్ కుమార్, లింగంపల్లి సుజాత, దోమకొండ సుజాత, , వరుణ్ రెడ్డి, జ్వాలంధర్, బోధ నేతల




సిబ్బంది గజానంద్, ఆడే కృష్ణవేణి, రుక్మిణి, తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో కొనసాగుతున్న డీప్ సర్వే

- అడ్డదారిన డబుల్ బెడ్ రూముల్లో పాగా వేసిన లబ్ధిదారుల్లో గుబులు
- స్వచ్ఛందంగా తప్పుకుంటే మేలు వ్యక్తిగత పూచి తీసుకుంటే భవిష్యత్తుకు చేటు

**ఖానాపూర్, జూలై 26 (ప్రజాజ్యోతి):** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల కోసం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ ంలోని కొమరం భీమ్ చౌరస్తాలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఎంపికలో జరిగిన అవకత వకలపై అర్హులైన లబ్ధిదారులు ఫిర్యాదులు కలెక్టర్కు చేసిన నేపథ్యంలో ఆదేశాల మేరకు అసలైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు లోతైన సర్వేలు జరుపు తున్నారు దీంతో అడ్డదారిలో అధికారులకు నాయకులకు డబ్బు లు ఇచ్చి సంపాదించుకొని డబుల్ బెడ్ రూమ్లో తిష్ట వేసిన లబ్ధిదారుల గుండెల్లో గుబులు రేగుతున్నాయి గతంలో 1400 మంది దరఖాస్తులు 415 డబుల్ బెడ్ రూమ్ ల కోసం చేసుకోగా అందులో 700 మంది ని ఎంపిక చేసి లక్కీ లాటరీ పేరా ఇష్టాను సారంగా ఇల్లు కేటాయించారన్న ఆరో పణలు ఉన్నాయి. అప్పట్లో వివిధ మండలాల నుంచి వచ్చిన రెవెన్యూ అధికారులే రాజకీయ ప్రజా ప్రతినిధులకు కొమ్ము కాసి అవినీతిలో వాటా తీసుకొని ఇల్లు కేటాయించారని ప్రచారంలో ఉంది దీంతో అప్పటి అధికారుల గుండెల్లో నూ అవినీతికి పాల్పడిన ప్రజా ప్రతి నిధుల్లోనూ పార్టీ నాయకుల్లోనూ తీసుకున్న డబ్బులు బయటపడతాయని ఆందోళన పడు తున్నారు ఇచ్చిన డబ్బులు వసూలు చేయ డానికి ప్రచారాలు జరుగుతాయన్న భయాందోళనలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీలో చేరిన నాయకులకు టికెట్లు వస్తాయో రాదన్న బెంగ ఇప్పటినుంచి మొదలైందని తెలుస్తోంది పోరాట నాయకులు గా పేరున్న వ్యక్తి భార్య స్వంత ఇల్లు ఉన్నా డబుల్ బెడ్ రూమ్ లో ఉంటున్నట్టు తెలిసింది అలాగే పట్టణవాసులు కాకుండా పల్లె గ్రామా లతో పాటు వలసవాదులు నియోజక వర్గంలో ఆధార్ కార్డు సృష్టించి పక్క



నియోజకవర్గాల్లో ఉంటున్న వ్యక్తులకు కేటాయించడం జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి

### అనర్హులు స్వచ్ఛందంగా తప్పుకుంటే మేలు

సొంత ఇండ్లు ఆస్తులు ప్లాట్లు కలిగిన వ్యక్తులు ప్రజా నాయకుల పైరవీలతోనూ డబ్బులు ఇచ్చి పొందిన అనర్హులు తప్పుకుంటే మేలని లేనిపక్షంలో క్రింది స్థాయి నుంచి హైకోర్టు వరకు ఫిర్యాదులు చేసిన మేరకు అధికారులకు లబ్ధిదారుల వ్యక్తిగత హామీ పత్రాలు (బాండ్ పేపర్లు ) తీసుకుంటే భవిష్య త్తుకు చేటు కలుగుతుందని పైగా క్రిమినల్ కేసులు కూడా అవుతాయని సర్వే అధికారులు వ్యాఖ్యానిస్తున్నట్లు తెలిసింది సర్వేలో జాప్యం తో పాటు, ప్రభుత్వం మారడం వల్ల ఇప్పుడు సర్వే చేస్తున్న అధికారులు ఎవరి ఒత్తడులకు తలఒగ్గా కుండా క్షుణ్ణంగా సర్వే చేసి పై అధికారులకు నిష్పక్షపాతంగా జరిపేందుకు పూనుకున్నట్లు తెలిసింది దీంతో అడ్డదారిన వచ్చిన లబ్ధిదారులు ఇప్పటికే ఏం జరుగుతుందో ఎవరి ద్వారా ఏమి ఇచ్చిపుచ్చుకాలతో వచ్చారు ఒకే కుటుంబంలో ఒకేసారి ముగ్గురు నలుగురికి కూడా డబుల్ బెడ్ రూమ్ లో చోటు చేసుకున్న వ్యక్తులు సైతం ఆందోళనకు గురి అవుతున్నట్టు తెలిసింది ఏది ఏమైనా డబల్ బెడ్ రూమ్ ల అర్హులు, అనర్హుల సర్వే తో ఏం జరగనుందో ఫిర్యాదు చేసిన అర్హులు తమకు వస్తాయన్న ఆశ ఇప్పటికే నివాసముంటున్న వాళ్లలో ఇల్లు పోతాయో అన్న నిరాశల మధ్యన ఆందోళన పెరిగిపోయింది.

## కార్గిల్ యుద్ధం భారత సైనికుల ధైర్యం

**సైనికుల త్యాగాల వల్లనే దేశంలో సుశాంతం**

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**కార్గిల్ విజయ దివాస్ సంద ర్భంగా అమరవీరులకు ఘన నివాళులు**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26 (ప్రజాజ్యోతి):** కార్గిల్ యుద్ధం భారత సైనికుల ధైర్యమని అది దేశభక్తికి అర్థం పడుతుందని వారి త్యాగాల వ ల్లనే మనం నేడు సుశాంతంగా జీవించ గలుగు తున్నామని అ దిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. జిల్లా కేం ద్రంలోని మున్సిపల్ కార్యాల యం ఆవరణలో శనివారం కార్గిల్ విజయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పా ల్గొని కార్గిల్ యుద్ధంలో దేశాని కి ప్రాణత్యాగం చేసిన అమరవీ రులకు ఘనంగా నివాళులు అ ర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ కార్గిల్ విజయ్ దివ స్'కు 26యేళు నిండాయాని అన్నారు. ఆపరేషన్ విజయ్ పేరిట కార్గిల్ నుంచి యుద్ధభేరి మోగించి కార్గిల్ కొండల నుంచి శత్రుమూకలను తరిమికొట్టిన సందర్భంగా ప్రతీయేటా జులై 26 న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటున్నామని, ఇవాళ్టితో కార్గిల్ విజయ్ దివ స్‌కు సరిగ్గా 26ఏళ్లు నిండాయ న్నారు."కార్గిల్ యుద్ధం భారత సైనికుల ధైర్యం, దేశభక్తికిఅద్దం పడుతుందని, వారి త్యాగాల వల్లనే మనం నేడు సుశాంతం గా జీవించగలుగుతున్నామని తెలుపుతూ యువత దేశసేవ లో ముందుండాలి," అని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్రవంతి, మున్సిపల్ క మిషనర్ సీవియన్ రాజు, ఎక్స్ సర్వీస్ మెన్ మెంబర్, తదిత రులు పాల్గొన్నారు.

